ప్రజాశక్తి
సోమవారం 25 డిసెంబర్ 2023   5
శ్రీ సత్యసాయి

కొత్తచెరువులో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్, అంగన్వాడీలు

సామగ్రి సరే.. మైదానాల మాటేమిటి..?

26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న 'ఆడుదాం.. ఆంధ్ర'

పలు చోట్ల క్రీడా మైదానాలు కరువు

సరైన మార్గదర్శకాలు అందక తలలు పట్టుకుంటున్న నిర్వాహకులు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించింది. తొలుత ఈనెల 15వ తేదీన ప్రారంభిస్తున్నట్లు చెప్పి సాంకేతిక కారణాలవల్ల ఈనెల 26వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపింది. ఇది ఇలా ఉండగా ఈ కార్యక్రమం నిర్వహణ ఎలా అనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనికి చేపట్టవలసిన చర్యలపై దృష్టిసారించలేదన్న విమర్శలు వినపడుతున్నాయి. పోటీలు ఎక్కడ, ఎలా ఆడించాలనే విషయంలో క్రీడా ఉపాధ్యాయులకు ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదు. సచివాలయాల పరిధిలో మైదానాలు చాలా చోట్ల లేవు. ఎక్కడ ఆడించాలో తెలియని పరిస్థితి నెలకొంది. క్రీడలు ఆడించేందుకు సంబంధించిన మార్గదర్శకాలు ఉపాధ్యాయులకు, క్రీడా సంచాలకులకు అందించలేదు. దీంతో వారు ఎలా నిర్వహించాలో తెలియక సతమతమవుతున్నారు. ప్రతి సచివాలయానికి పురుషులు, స్త్రీల విభాగం నుంచి ఐదు క్రీడలకు 258 మందిని నమోదు చేయించాలని, 16 నుంచి 60 ఏళ్ల వయసు వారు అర్హులని వార్డు, గ్రామస్థాయిలో జట్లను ఎంపిక చేసి ఆడించాలని మాత్రమే ప్రభుత్వం

ఆదేశాలిచ్చింది. ఇక్కడ గెలిచిన వారిని మండల స్థాయికి, అక్కడ నుంచి నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయికి పంపించాలన్నది ప్రభుత్వ నిర్ణయం. ఈ మేరకు సచివాలయ కార్యదర్శులకు క్రీడాకిట్లు అందించారు. అయితే వీటిలో కోకో, వాలీబాల్, ఆటల కోసం స్తంభాలు సరఫరా చేయలేదు.

పక్క సచివాలయాలకు వెళ్లక తప్పదు

అన్ని సచివాలయాల పరిధిలో క్రీడా మైదానాలు లేవు. హిందూపురం పురపాలక సంఘంలో ఉన్నా 43 సచివాలయాల పరిధిలో పూర్తిస్థాయిలో ఎక్కడ క్రీడా మైదానాలు లేవు. పురపాలక సంఘంలో ఎంజిఎం మైదానం, ముదిరెడ్డిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం, కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం మాత్రమే ఉన్నాయి. ఇక రూరల్ మండలంలో తీసుకుంటే 14 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్నత పాఠశాలలు ఉండే ప్రాంతాల్లో మాత్రమే అరకొర సౌకర్యాలతో క్రీడా మైదానాలు ఉన్నాయి. మిగిలిన గ్రామాల్లో క్రీడా మైదానాలు లేవు. అదే విధంగానే జిల్లా వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్న గ్రామాల్లో మాత్రమే అరకొర సౌకర్యాలతో క్రీడా మైదానాలు ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో అయితే ప్రయివేటు పాఠశాలలకు చెందిన మైదానాలు అక్కడక్కడ అందుబాటులో ఉన్నాయి. దీంతో ఖాళీ స్థలాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. మరోపక్క క్రీడా ఉపాధ్యాయులకు మూడు, నాలుగు సచివాలయాల పరిధిలో ఆటలు ఆడించాల్సిన బాధ్యతను అప్పగించారు. ఒక హిందూపురం నియోజకవర్గాన్ని పరిశీలిస్తే పంచాయతీ కేంద్రాలు మినహాయించి గ్రామాల్లో క్రీడా మైదానాలు లేవు. దీంతో క్రికెట్, కబడ్డీ, ఖోఖో పోటీలను వేరే చోట్ల ఆడించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మిగిలిన క్రీడల పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి క్రీడా సామాగ్రిని అయితే కొనుగోలు చేసింది. అయితే ఎక్కడ ఆడించాలి, ఎలా ఆడించాలి అన్న మార్గదర్శకాలు మాత్రం ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో వెలువడించలేదన్న భావన అధికార వర్గాల్లో వెల్లడవుతోంది. ఇది చాలాదన్నట్లు క్రీడాకారులను నమోదు చేసే బాధ్యత వాలంటీర్లకు అప్పగించడంతో వారు బాధ్యతను మరిచి వారి పరిధిలో 16 నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరిని నమోదు చేశారు. దీంతో హిందూపురం పట్టణ జనాభా సుమారు 2 లక్షల వరకు ఉంటే ఇప్పటికే లక్షా అరవై వేల వరకు వివిధ క్రీడలు ఆడడానికి ప్రజలు ఉత్సాహం చూపించి నమోదు చేసినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ఆదిలోని హంసపాదు ఎదురవుతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సమస్యలు పరిష్కరించేదాకా పోరాటం

అంగన్వాడీలు తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం 13వ రోజు సత్యసాయి జిల్లాలో తమ ఆందోళనలు కొనసాగించారు. ఆదివారం సాయంత్రం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లాలో పెనుకొండ, హిందూపురం, చిలమత్తూరు, ధర్మవరం, గుడిబండ, రొద్దం, లేపాక్షి, మడకశిర, ఓబుళదేవరచెరువు, ముదిగుబ్బ, కొత్తచెరువు తదితర ప్రాంతాల్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నల్లమాడ ఆర్టీసీ బస్టాండ్

ప్రజాశక్తి-నల్లమాడ

ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నల్లమాడ ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. ప్రయాణికులు లేక వెలవెలబోతుంది. ఈ భవనం నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేయంతో బూజు పట్టి శిథిలావస్థకు చేరింది. చుట్టూ చెత్తచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. టిడిపి ప్రభు త్వంలో ఎమ్మెల్యే ఎస్.వెంకటరెడ్డి చొరవతో తెలుగు గ్రామీణ క్రాంతి పథకం నిధులతో ఈ బస్టాండ్‌ను నిర్మించారు. దీనికి రైతు శివకేశవరెడ్డి ఎకరా స్థలం దానంగా ఇచ్చారు. అప్పటి ఎమ్మెల్యే అగిశం వీరప్ప ఈ బస్టాండ్‌ను ప్రారంభించారు. అప్పట్లో ఆర్టీసీ అధికారులు కంట్రోల్ రూమ్‌తో పాటు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం బస్టాండ్‌తో పాటు ప్రాంగణాన్ని శుభ్రం చేసేవారే కరువయ్యారు. భవనం నిర్వహణ అటకెక్కింది. హోటళ్లు, దుకాణాలు మూతపడ్డాయి. కంట్రోలర్ పోస్టు కూడా తీసేశారు. మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. బస్సులు నామమాత్రంగా వచ్చి పోతుంటాయి. విసిరేసినట్లు గ్రామంలో ఓ మూలన ఉండడం, కూర్చోడానికి, వేచిఉండడానికి ఏమాత్రం సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికు లు ఇటువైపు రావడం మానేశారు. దీంతో బస్టాండ్ నిరుపయోగంగా మారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండ్ దుస్థితి గురించి ఇప్పటికే పలుమార్లు ఆర్టీసీ డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి నల్లమాడ బస్టాండ్‌ను ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

నల్లమాడ బస్టాండ్

మడకశిర తహశీల్దార్ సస్పెన్షన్

ప్రజాశక్తి – మడకశిర

మడకశిర తహశీల్దార్ ముర్షావలిని కలెక్టర్ అరుణ్‌బాబు సస్పెండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన వెలువడింది. పట్టాదారు పాసుపుస్తకం కోసం శనివారం మడకశిర తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఓ రైతుతో తహశీల్దార్ జరిపిన సంభాషణ సోషల్‌మీడియాలో వైరల్ అయింది. "పై స్థాయి అధికారులు వచ్చినపుడు వారి వసతుల కోసం వేలాది రూపాయలు చేతి నుంచి ఖర్చు చేస్తున్నాం. మాకు పై స్థాయి నుంచి ఆంక్షలు వచ్చినప్పుడు మేమూ ఏమి చేయలేని పరిస్థితి. కావున మీ లాంటి రైతుల ద్వారా ఎంతో కొంత తీసుకుంటేనే మాకు గిట్టుబాటు అయ్యేది" అన్న మాటలు దుమారం రేపాయి. ఈనేపథ్యంలో దీన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్ తహశీల్దార్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సస్పెండ్‌కు గురైన తహశీల్దార్ ముర్షావలి

ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు విగ్రహావిష్కరణ

హాజరైన కాపు తెలగ జెఎసి ఛైర్మన్ దాసరి రాము, సినీ నటులు పృథ్వీరాజ్

ప్రజాశక్తి-బుక్కపట్నం

15వ శతాబ్దంలోనే భవిష్యత్తును దృష్టి లో ఉంచుకొని తాగు, సాగునీటి కోసం గ్రామ గ్రామాన చెరువులు తవ్వించిన మహోన్నత వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలు అని కాపు తెలగ జెఎసి ఛైర్మన్ దాసరి రాము, సినీ నటులు పృథ్వీరాజ్ కొనియాడా రు. బలిజ సంఘం ఆధ్వర్యంలో బుక్కపట్నంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయలు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి కాపు సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరై శ్రీకృష్ణదేవ రాయలు కీర్తిని కొనియాడారు. ఆయన చూపించిన అడుగుజాడల్లోనే బలిజలు పయనించా లని, సేవా కార్యక్రమాలు చేస్తూ ఆయన కీర్తి ప్రతిష్టలను ఊరూరా తెలియజేయాలని పిలుపుని చ్చారు. బలిజలు ఐకమత్యంతో మెలిగితేనే అన్ని రంగాల్లో ముందుకెళ్లగలరన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

తమ్ముళ్లలోనూ అలజడి...

అసెంబ్లీ అభ్యర్థిత్వాలపై గుబులు

అవకాశం వస్తుందా.. లేదా..?

ఆందోళనలో ఆశావహులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో వైసిపి పెద్దఎత్తున మార్పులు, చేర్పులు చేపడుతోంది. సర్వేల ఆధారంగా సిట్టింగులకు పెద్దఎత్తున పక్కనపెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో ఆ పార్టీలో అలజడి నెలకొంది. ఎవరి సీటు ఉంటుందో... పోతుందోనన్న గుబులు రేగుతోంది. ఇదే పరిస్థితి ఇంచుమించు టిడిపిలోనూ కనిపిస్తోంది. వైసిపి మార్పులకు అనుగుణంగా టిడిపిలోనూ మార్పులుండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉభయ జిల్లాల్లో వైసిపి సుమారు పది స్థానాల్లో మార్పులు చేపట్టే అవకాశాలున్నట్టు రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. అదే స్థాయిలో టిడిపిలోనూ మార్పులు జరుగుతాయన్న ప్రచారం రాజకీయవర్గాల్లో నడుస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అనంతపురం జిల్లాలో ఘోరంగా దెబ్బతింది. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నడూ ఇంత ఎక్కువ స్థానాల్లో టిడిపి ఓటమిని చవిచూసిన దాఖలాల్లేవు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలుంటే 12 వాటిల్లో ఓటమి చెందింది. ఉరవకొండ, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాత్రమే గెలుపొందింది. దీంతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాల్లో విజయం సాధించే దిశగా అడుగులు వేయాలన్న ఆలోచన టిడిపిలో నెలకొంది. ఇందుకు అనుగుణంగానే మార్పులు చేపట్టే ఆలోచనలో ఆ పార్టీ అధిష్టానమునట్టు తెలుస్తోంది. గతంలో గెలుపొందిన ఉరవకొండ, హిందూపురం స్థానాల్లో ఎటువంటి మార్పులుండే అవకాశాల్లేవు. నందమూరి బాలకృష్ణ, పయ్యావుల కేశవ్ యథాతథంగా పోటీలో ఉండనున్నారు. ఇక తాడిపత్రిలో జెసి కుటుంబమే మార్పులేకుండా ఉండనుంది. ఇక రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించి పరిటాల సునీత రాప్తాడుకు ఉండగా, ధర్మవరం నియోజకవర్గ బాధ్యతలను పరిటాల శ్రీరామ్ చూస్తున్నారు. వీరికే ఉంటుందని వారు చెబుతున్నప్పటికీ సామాజిక సమీకరణల నేపథ్యంలో ధర్మవరంలో మార్పులుంటాయా లేదా అన్న మీమాంస ఆ పార్టీవర్గాల్లో ఇప్పటికీ కొనసాగుతోంది. అదే సందర్భంలో జనసేనతో కలసి టిడిపి పొత్తు ఉండటంతో ఆ స్థానాన్ని జనసేన అడుగుతున్నట్టు సమాచారం. ఇకపోతే తక్కిన చోట్ల కూడా పెద్దఎత్తునే మార్పులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రిజర్వు స్థానాల్లో ఇప్పటికీ స్పష్టత లేదు. శింగనమల, మడకశిర రెండు చోట్ల ఇంఛార్జులకు, ఇతర నేతలకు మధ్య సమన్వయం లేదు. దీంతో వారున్నా మొత్తం వ్యవహారాలు ఇతరులే చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడున్న ఇంఛార్జులనుకొనసాగిస్తారా లేక కొత్తవారినీ తీసుకొస్తారా అన్న చర్చ కూడా నడుస్తోంది. ఇక కళ్యాణదుర్గం నియోజకవర్గంలోనూ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే మధ్య విభేదాలు తారాస్థాయిలోనే ఉన్నాయి. వీటిని అనేకమార్లు సమన్వయం చేసే ప్రయత్నం చేసినా ఫలించలేదు. దీంతో ఇక్కడ ఈ ఎన్నికల్లో ఇతరులను తీసుకొస్తారా అన్న చర్చ సైతం నడుస్తోంది. అనంతపురం, పెనుకొండ, పుట్టపర్తి, గుంతకల్లు తదితర నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులను పాత వారినే కొనసాగిస్తారా లేక కొత్త వారిని తీసుకొస్తారా అన్న మీమాంస మాత్రం వీడటం లేదు. ఇప్పుడున్న నేతల్లోనూ మార్పులు, చేర్పులపై కొంత గుబులు నెలకొనే ఉంది. ఇప్పటికే పార్టీ నాలుగైదు రకాలుగా సర్వేలు సైతం నిర్వహిస్తోంది. వీటన్నింటినీ బేరీజు వేసుకుని అభ్యర్థులను ఖరారు చేసే ఆలోచనలోనున్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా మార్పులు, చేర్పుల అలజడి తమ్ముళ్లలోనూ నెలకొంది.

నేడు బాబయ్య స్వామి గంధం వేడుకలు

పెనుకొండ : పట్టణంలోని బాబయ్య స్వామి దర్గా మొదటి గంధం వేడుకను విజయవంతం చేయాలని మెదటి గంధం పీఠాదిపతి సజ్జాద్ బాబా పేర్కొన్నారు. ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ ఏడాది బాబయ్య స్వామి 751వ మెదటి గంధం వేడుకను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గంధం వేడుకలలో హిందూ ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. ఈసందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

కేంద్ర మంత్రి దేవ్‌సిన్హా చౌహాన్

ప్రజాశక్తి - చిలమత్తూరు, లేపాక్షి

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్ సహాయం మంత్రి దేవ్ సిన్హా చౌహాన్ కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం లోని లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్షేత్ర ప్రచార సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ హామీలపై వెలువడిన క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన గ్రామీణ పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చేరాలన్న ఉద్దేశంతో నవంబర్ 15 నుంచి డిసెంబర్ 26 వరకు దేశవ్యాప్తంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం కోసం 17 రకాల పథకాలు గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం అమలవుతున్నాయని వీటన్నింటిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. చిలుమత్తూరు లోని 40 సహాయక మహిళా సంఘాలకు రూ . 4కోట్ల చెక్కు, ఎన్ ఆర్ ఎల్ ఎం పథకం ద్వారా రూ.18 లక్షల 78 వేల రూపాయల చెక్కు , సాయిల్ హెల్త్ కార్డులు తదితర వాటిని మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. లేపాక్షిలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో మొబైల్ వ్యాను ద్వారా వీడియో చిత్ర ప్రదర్శన జరిగింది. అలాగే వికసిత్ భారత్ సంకల్పం లక్ష్య సాధన కొరకు మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. నవోదయ జవహర్ గురుకుల పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అనంతరం లేపాక్షిలోని 18 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.1కోటి 45 లక్షల రూపాయల చెక్కును, మరియు ఉజ్వల యోజన పథకం ద్వారా 5 మంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, గ్రామ వార్డు సచివాలయ కోఆర్డినేటర్ శివారెడ్డి, డిఎల్‌డిఒ శివకుమారి, లేపాక్షి సర్పంచి ఆదినారాయణ, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, హరికృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, తహశీల్దార్ నాగరాజు, చిలమత్తూరు సర్పంచి సంధ్య,ఎంపీడీవో నరేష్ క్రిష్ణ , స్పెషల్ ఆఫీసర్ రషీద్, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, ఎంపీడీవో నరసింహనాయుడు తహశీల్దార్ బాబు, కేంద్ర క్షేత్ర ప్రచార సమాచార మంత్రిత్వ ప్రతినిధి ఫణి కుమార్, శ్రీనివాసులు, ఎంఇఒ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

చిలమత్తూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి

కల్తీ ఆహారంపై జాగ్రత్తలు అవసరం

కల్తీ ఆహార నియంత్రణ జిల్లా అధికారి రామచంద్ర

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల అనేక రోగాలు కొని తెచ్చుకున్నట్లు ఉంటుందని ఆహార పదార్థాలు పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని జిల్లా ఆహార నియంత్రణ అధికారి రామచంద్ర హెచ్చరిస్తున్నారు. సమాజం వేగంగా అభివృద్ధి చెందుతుండడంతో అంతే వేగంగా కల్తీ ఆహార పదార్థాలు ఎక్కడపడితే అక్కడ విక్రయాలు జరుగుతున్నాయి. వాటిని తినటం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. హోటళ్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో ఈ కల్తీ యథేచ్ఛగా జరుగుతోంది. ప్రజలు అప్రమత్తంగా తగు జాగ్రత్తలు పాటించకుంటే ఆస్మా, క్యాన్సర్ తదితర రోగాలకు గురికావాల్సి వస్తుంది. నేడు ఏ వస్తువు చూసినా కల్తీమయం అవుతోంది. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినాకల్తీ అనేది సర్వసాధారణమవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కల్తీ ఆహార నియంత్రణ అధికారి రామచంద్ర ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖి ఇంటర్వ్యూలో పలు అంశాలను తెలియజేశారు.

ప్రశ్న : ఆహార కల్తీ ని ఎలా నిర్ధారిస్తారు? తీసుకునే చర్యలు ఏమిటి?

జవాబు: కల్తీ ఆహారం నియంత్రించడానికి భారత ప్రభుత్వం 2016లో చట్టం తెచ్చింది. దీని ప్రకారం ఏడాదికి రూ.12 లక్షల వరకు టర్నోవర్ ఉన్న వ్యాపారులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్ పొందాలి. లైసెన్స్ లేని వారికి ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు ఆరు లక్షల వరకు జరిమానా ఉంటుంది. హోటళ్లలో, కిరాణా షాపులలో కాలం చెల్లిన వస్తువులు అమ్మితే నేరం. కల్తీ ఉన్న ఆహార పదార్థాలను హైదరాబాదులోని ల్యాబ్ కు శాంపిల్ పంపడం జరుగుతుంది. అక్కడ నుంచి 20 రోజులకు కల్తీ ఆహారం పై నివేదికలు వస్తాయి. వాటి ఆధారంగా కోర్టులో చట్టపరంగా శిక్షలు వేస్తారు. రిజిస్ట్రేషన్, లైసెన్సులు అన్ని ఆన్‌లైన్ లో జరుగుతాయి.

ప్ర : ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు ?

జ : శ్రీ సత్యసాయి జిల్లా కొత్తగా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 312 కేసులు నమోదయ్యాయి. వీటిలో సురక్షితం కానివి, మిస్ బ్రాండ్ కేసులు నమోదు కాగా వాటిని బట్టి కోర్టులు వివిధ రకాలుగా శిక్షలు వేసాయి.

ప్ర : కల్తీ అనేది ఏ ప్రాతిపదికన నిర్ధారిస్తారు ?

జ : కాలం చెల్లిన వస్తువులు విక్రయించడం చట్టరీత్యా నేరం. హోటళ్లలో వాడిన నూనెను తిరిగి రెండు మూడు రోజులుగా వాడుతుంటారు. దానివల్ల క్యాన్సర్, ఆస్మా లాంటి రోగాలు వస్తాయి. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వాడిన నూనెను వాడుతూ ఉంటారు. ప్రస్తుతానికి అవి తినేటప్పుడు రుచికరంగా ఉన్నా వాటి వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయి. కిరాణా షాపులలో గడువు ముగిసిన వస్తువులను విక్రయిస్తుంటారు. వాటిని వినియోగదారులు తీసుకోరాదు.

ప్ర : ప్రజలకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు ఏమిటి ?

జ : వస్తువులను కొనే ముందు ఎప్పుడు తయారు చేశారు. వస్తువుకు నిర్దేశించిన గడువు గమనించి కొనుగోలు చేయాలి. ఎట్టి పరిస్థితులలో గడువు పూర్తి అయిన వస్తువులను కొనరాదు. తాత్కాలికంగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల పదార్థాలు రుచిగా ఉన్న ఎప్పటికీ ఆయిల్ ఫుడ్ ను తినడం వల్ల రోగాలను మనమే కొని తెచ్చుకున్న వారమవుతాము. తాజాగా వేడివేడి పదార్థాలనే భుజించాలి. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి.

ప్ర : కల్తీ ఆహారంపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారా?

జ : పాఠశాలల్లోనూ, అవకాశం వచ్చిన ప్రతిచోట కల్తీ ఫుడ్ పైన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ఉన్నాం.కొత్త జిల్లా ఏర్పడినందున తగినంత సిబ్బంది లేరు. వాహన సౌకర్యం కూడా లేదు. దీంతో ఇబ్బందులు పడుతూనే విధులు నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాల్సుంది.

కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన

కొనసాగిన అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి-హిందూపురం

గత 13 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నా సిఎం జగనన్నకు కనబడడం లేదని, కనీసం కొవ్వొత్తుల వెలగులోనైనా తమ నిరసన కార్యక్రమాలను చూడాలని అంగన్వాడీలు కోరారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఆదివారం రాత్రి సిఐటియు నాయకులతో కలిసి పట్టణంలోని ఇందిరా పార్కు నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ కొవ్వొత్తులు చేతిలో పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. చీకటిలో ఉన్న జగనన్న..వెలుగులోకి వచ్చి చూడన్నా... ఇచ్చిన హామీలను నెరవేర్చన్న అంటూ నినాదాలు చేశారు. వీరికి సిఐటియు జిల్లా నాయకులు సాంబశివ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి లావణ్య మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు అత్తార్ బాబా, అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు శిరీష, వరలక్ష్మి, శైలజ, ఆసీఫా, ఆయిషా, తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : సమస్యల పరిష్కారం అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా సాయంత్రం మండల వ్యాప్తంగా దాదాపు 85 అంగన్వాడీ సెంటర్ల కార్యకర్తలు, ఆయాలు కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి మహదేవమ్మ, కోశాధికారి లక్ష్మీదేవి, మండలంలోని అన్ని సెక్టార్ల లీడర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్వాడీ సిబ్బంది రాత్రి అంబేద్కర్ సర్కిల్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. వీరికి సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయప్ప, శ్రీరాములు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు మునిమాల, రంగమ్మ, ఆశీర్వాదమ్మ పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల పరిధిలోని అంగన్వాడీలు రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టి నిరసన తెలిపారు. ఉదయం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీలు చేపట్టిన దీక్షకు సిపిఎం, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిపిఎం, సిఐటియు నాయకులు బాబు, వెంకటేష్, పోతలయ్య, లక్ష్మీనారాయణ, రహంతుల్లా, చాంద్‌బాషా, అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా, టీచర్ ఇందుమతి, హెల్పర్లు పాల్గొన్నారు.

పెనుకొండ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం రాత్రి అంగన్వాడీలు పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వీరికి సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తిప్పన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, నారాయణ, ఉత్తప్ప, భావమ్మ,, షాను, రూప, నిర్మల, పుష్ప పాల్గొన్నారు.

హిందూపురం : కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టిన అంగన్వాడీలు

చిలమత్తూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అంగన్వాడీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వీరికి గ్రామస్తులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. వీరికి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణ, అయూబ్‌ఖాన్, నాయకులు బాలాజీ, షేక్షావలి, అంగన్వాడీలు పోతక్క, దీనా, మాంచాలినిదేవి, అనిత, క్రిష్ణవేణి, భువనేశ్వరి, లలిత పాల్గొన్నారు.

లేపాక్షి : సమ్మెలో భాగంగా అంగన్వాడీ సిబ్బంది, ప్రీ స్కూల్ చిన్నారులతో కలిసి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకురాళ్లు ధనమ్మ, రత్నమ్మ, భాగ్యమ్మ, నాయకుడు నరసింహప్ప పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలో అంగన్వాడీ కార్యకర్తలు ఉదయం ధర్నా చేపట్టారు. రాత్రి అంగన్వాడీ కార్యకర్తల జిల్లా కార్యదర్శి శ్రీదేవి, ఉషారాణి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు.

రొద్దం : మండల పరిధిలోని మరువపల్లి, కందుకూర్లపల్లి, రొద్దం, కల్లుకుంట తదితర గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

ధర్మవరంలో ..

చిలమత్తూరులో..

ఓబులదేవరచెరువులో..

పెనుకొండలో..

చిన్నకోడిపల్లిలో పడకేసిన పారిశుధ్యం

30 మందికి జ్వరాలు

రొద్దం : మండల పరిధిలోని చిన్నకోడిపల్లి గ్రామంలో పారిశుధ్యం పడకేసి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామంలో కొంతకాలంగా మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో డ్రెయినేజీ కాలువల్లో చెత్తచెదారం పేరుకుపోయింది. దీంతో మురుగు నీరు నిల్వ ఉండి రోడ్లపై పారు తోంది. దీంతో దుర్వాసన, దోమలు విజృంభించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికే దాదాపు 30 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గ్రామస్థులు వాపోతున్నారు. జ్వరంతో బాధపడుతున్న కార్మికుడు సురేష్ బెంగళూరు ఆసుపత్రిలో, మరో మహిళ చౌడమ్మ హిందూపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. ఇంతవరెకూ వైద్యాధికారులు కానీ, సచివాలయ సిబ్బంది కానీ, పంచాయతీ కార్యదర్శి పట్టించుకున్నా పాపాన పోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామంలో నిలిచిన మురుగునీరు

'చిలకం' ఆధ్వర్యంలో 'సేవ్ ధర్మవరం'

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని 1వ వార్డు గూడ్స్ షెడ్ కొట్టాలు, 40వ వార్డు గుట్టకిందపల్లిలో 'సేవ్ ధర్మవరం' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆ వార్డు టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల కష్టాలు తెలుసుకున్నారు. పలువురు పింఛన్లు, రోడ్లు, డ్రెయినేజీ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన చిలకం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయా సమస్యలను తప్పక పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, బత్తలపల్లి మండల కన్వీనర్ రవి, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్, సభ్యులు కడపల సుధాకర్‌రెడ్డి, టోపీ సాబ్, జీవి, వెంకటేష్, షఫీ, రాజు, ప్రకాష్, సుధాకర్, కుమార్, స్వామి, మిర్యాల లక్ష్మీనారాయణ, నాగార్జున, సుధాకర్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న చిలకం

మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలి : వైసిపి

ప్రజాశక్తి-మడకశిర రూరల్

రాబోయే ఎన్నికల్లో మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలని నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. గుడిబండ జడ్పిటిసి భూతరాజు ఆదివారం సీనియర్ నాయకులు బిహెచ్ రాయుడు, రిటైర్డ్ ఆర్డబ్ల్యూఎస్ ఎఇఇ శివలింగప్పతో కలిసి పట్టణంలోని ప్రెస్ క్లబ్ వద్ద సమావే శం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలందరూ కష్టపడి పనిచేయడంతోనే డాక్టర్ తిప్పేస్వామి ఎమ్మెల్యేగా గెలిచాడన్నారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే తిప్పేస్వామికి కానీ వారి కుటుంబ సభ్యులకు కానీ ఆయన అనుచరులకు కానీ టికెట్ ఇస్తే వైసిపి ఓడి పోతుందన్నారు. స్థానికేతరులకు ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే తామంతా ఏకమై తిరుగుబాటు చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తిప్పేస్వామిపై అవినీతి ఆరోపణలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీశాయన్నారు. దాదా పు పది మంది ఆశావహులు ఉన్నామని పార్టీ అధినేత జగన్, రాయలసీమ కోఆర్డినేటర్, మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, అబ్జర్వర్ పోకల అశోక్‌బాబు సర్వేలు చేయించి స్థానికులకే అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎల్‌కె.నరసింహప్ప, సినీ డైరెక్టర్ ధనరాజు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే సేవ చేస్తా...

టిడిపి నాయకులు బంగారు కృష్ణమూర్తి

ప్రజాశక్తి కదిరి అర్బన్

తనకు రాజకీయంగా అవకాశం ఇస్తే ప్రజలకు, పార్టీకి సేవ చేస్తానని కదిరికి చెందిన బంగారు కృష్ణమూర్తి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రస్థానాన్ని వివరించారు. 1989 న ఆర్టీసీ కార్మికుడిగా విధులు ప్రారంభించి 2000 సంవత్సరములు ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ చేశారు. అప్పటినుండి వ్యాపారవేత్తగా, బంగారు బిజినెస్ చేస్తే పేరు ప్రతిష్టలు పెంచుకొని అందరి నోట బంగారు కృష్ణమూర్తిగా పిలవబడుతున్నారు. అయితే కాక కదిరి ప్రాంతంలో మంచి రైతుగా కూడా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు. వారంలో 3 రోజులు బంగారం వ్యాపారం,మిగితా రోజులలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతూ వ్యక్తిగత పనుల మీద శ్రద్ధ కనపర్చుకుంటున్నారు. తన పిల్లలను కూడా ప్రజాసేవ చేసేందుకు న్యాయ శాస్త్రాన్ని చదివిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి నుంచి టిడిపికి అభిమానిగా ఉన్న కృష్ణమూర్తి గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తూ, పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కదిరికి చేరుకున్న సందర్భంలో అన్న క్యాంటీన్‌ను ఆయన చేతులమీదులుగా ప్రారంభించి నేటికి కూడా కొనసాగిస్తున్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి తరపున తనకు అవకాశం ఇస్తే హిందూపురం పార్లమెంటు స్థానానికి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని కృష్ణమూర్తి ఈసందర్భంగా తన మనసులో మాటను చెబుతున్నారు. ప్రజా ప్రతినిధిగా రాజకీయానికి వన్నె తెచ్చే విధంగా పార్లమెంటులోని ప్రజలకు సేవ చేయాలన్నది తన కోరిక అని ఈసందర్భంగా కృష్ణమూర్తి చెబుతున్నారు. కదిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అనుచరుడిగా హిందూపురం పార్లమెంటు స్థానంలో కృష్ణమూర్తికి తగిన గుర్తింపు ఉంది.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం బంగారు కృష్ణమూర్తిని ఏ మేరకు గుర్తించి ఆయన సేవలను ఉపయోగించుకునేందుకు ఎలాంటి అవకాశం కల్పిస్తుందో వేచి చూడాల్సుందని ఆయన అభిమానులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబుతో బంగారు కృష్ణమూర్తి (ఫైల్‌ఫొటో)

అన్నాక్యాంటిన్‌లో భోజనం వడ్డిస్తున్న కృష్ణమూర్తి (ఫైల్‌ఫొటో)

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు వద్దు : సిపిఎం

ముదిగుబ్బ : వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం దుర్మార్గమని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. స్థానిక సొసైటీ ఆవరణలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, కార్యవర్గ సభ్యుడు నరసింహులు, ఎస్ఎఫ్ఐ నాయకుడు బాబ్‌జాన్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని, కావున వాటిని బిగించరాదని కోరారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శిగా ఆటో పెద్దన్న, సిపిఎం ఎగ్జాలరీ కమిటీ సభ్యులుగా బండల వెంకటేష్, పోతులయ్య, ఆదినారాయణను ఎన్నుకున్నారు. సమావేశంలో సిపిఎం కార్యవర్గ సభ్యులు 30 మంది పాల్గొన్నారు

నేడు జిల్లాస్థాయి స్పందన రద్దు

పుట్టపర్తి క్రైమ్ : కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని క్రిస్మస్ పండుగ నేపథ్యంలో ఈ నెల 25వ తేదీ రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు.

రాయలసీమ పొలిటికల్ ఛైర్మన్‌గా వెంకటేష్

ముదిగుబ్బ : ముదిగుబ్బకు చెందిన వంకదారి వెంకటేష్ ఆర్యవైశ్య మహాసభ రాయలసీమ పొలిటికల్ ఛైర్మన్‌గా రెండోసారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు శాసనసభ, పార్లమెంటు స్థానాలు కేటాయించాలని కోరారు. అందుకోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి చేయూతనందిస్తానన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ఓబుళదేవరచెరువు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం మార్క్ హాస్పిటల్ అనంతపురం వారి సహకారంతో ఒడిసి ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి, ఒడిసి యువ సైన్యం ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 180 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. యువ సైన్యం సభ్యులు టీ, బిస్కెట్, తాగునీరు ఏర్పాటు చేశారు. శిబిరంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, సామాజిక సేవకులు నిజాం, మార్క్ హాస్పిటల్ డాక్టర్ నాగరాజు, క్యాంప్ మేనేజర్ డి.వినోద్ కుమార్, యువ సైన్యం సభ్యులు లడ్డు బాబ్‌జన్, ఆరీఫ్, ఆసీఫ్, హర్షద్, గణేష్, వినోద్, అబు అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను కాపాడుదాం

కొత్తచెరువు : కురుబల ప్రాచీన సంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ సూచించారు. మండల పరిధిలోని లోచర్ల గ్రామంలో ఆదివారం కురుబ కులస్తులు నిర్వహించిన గుడికట్ల సంబరాల కార్యక్రమానికి సామకోటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా మునీరప్ప, లోచర్లప్ప, బీరప్ప, దాదులూరు, గోల పల్లయ్యస్వాములకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేసని ఆదినారాయణ, పూజారులు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

లేపాక్షి : లేపాక్షి నుంచి కొండూరు వెళ్లే రహదారిలో ఆదివారం రైతు అంజనప్పకు చెందిన గడ్డివామి దగ్ధమైంది. పశువుల కోసం నిల్వ ఉంచిన రూ. 60వేల విలువ చేసే గడ్డివామికి సాయంత్రం నిప్పు అంటుకుంది. స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా వారు వచ్చే లోపే పూర్తిగా కాలిపోయింది.

జగన్ చేసిన ప్రతి పనినీ ప్రజల్లోకి తీసుకెళ్దాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరిటౌన్

సిఎం జగన్ చేసిన ప్రతి పనినీ ప్రజల్లోకి తీసుకెళ్దామని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో ఆదివారం నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా సభ్యులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుచేశారని, వాటిని సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలన్నారు. ఎదుటి పార్టీలు పన్నుతున్న వ్యూహాలను దీటుగా తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం సోషల్ మీడియా సభ్యులకు వైసిపి గుర్తింపు కార్డులను అందజేశారు. సమావేశంలో జిల్లా, నియోజకవర్గ, మండల సోషల్ మీడియా కన్వీనర్లు, కోకన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

ఘనంగా వాల్మీకి విగ్రహావిష్కరణ

గుడిబండ : మండల పరిధిలోని కేకాతి గ్రామంలో వాల్మీకి కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహాన్ని ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, మడకశిర పట్టణ అధ్యక్షులు మనోహర్, రూరల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, నాయకులు లక్ష్మీనరసప్ప, భీమరాజు, రామాంజనేయులు, రవికుమార్, కృష్ణమూర్తి, శ్రీనాథ్, వెంకటేష్, బూదిపల్లి జయరాములు, రవికుమార్, నాగేంద్ర, కేకాతి నింగప్ప చిత్రశేఖర్, నాగభూషణం, గోవింద, గోపాల్‌నాయక్, తిప్పేస్వామి, మోహన్, శివన్న, నాగేష్, పవన్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు సర్వం సిద్ధం

పుట్టపర్తి అర్బన్ : క్రిస్మస్ వేడుకల సందర్భంగా సాయి కుల్వంత్ మందిరంతో పాటు, ప్రశాంతి నిలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే దేశ, విదేశీ భక్తులు తరలివచ్చారు. సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత కచేరి నిర్వహిస్తారు.

హిందూపురం : స్థానిక సిఅండ్ఐజి మిషన్ కాంపౌండ్ చర్చిలో క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని చర్చిలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, ఆపిల్, ఆరెంజ్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ రెవరెండ్ స్టీఫెన్‌రాజ్, సంఘం సెక్రటరీ డాక్టర్ ఏ.నాగేంద్ర కుమార్, ట్రెజరర్ విక్టర్ జాషువా, జాయింట్ సెక్రెటరీ సాల్మన్‌రాజ్, జాయింట్ ట్రెజరర్ ఆనంద్ రాజ్, డీకన్ సభ్యులు జార్జిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : క్రిస్మస్ వేడుకలకు స్థానిక సిఅండ్ఐజి మిషన్ చర్చితో పాటు పలు చర్చిలు ముస్తాబయ్యాయి. సోమవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు ఉంటాయని సిఅండ్ఐజి మిషన్ చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ జయానందం, కార్యదర్శి దార్ల రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి కె.బాలరాజు, కమిటీ సభ్యులు ఎంయు.వినయ్‌కుమార్ తెలిపారు.

ఎడ్లబండ్ల పోటీల విజేతలకు బహుమతులు

గోరంట్ల రూరల్ : ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆదివారం మండల పరిధిలోని గుమ్మయ్యగారిపల్లిలో శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ పర్యవేక్షణలో శ్రీమారెమ్మదేవి సేవా సమితి ఆధ్వర్యంలో ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించారు. 62 జతల ఎద్దులు పోటీల్లో పాల్గొనగా మొదటి 5 స్థానాల్లో నిలిచిన ఎద్దుల యజమా నులకు బహుమతులు నగదు, జ్ఞాపికలు అందజేశారు. వారిలో వరుసగా చందు(కొత్తచెరువు) కి రూ. 40వేలు, ద్వితీయ బహుమతి నవీన్‌కుమార్ రెడ్డి(గుమ్మయ్యగారిపల్లి)కి రూ. 30వేలు, లక్ష్మీనారాయణ (గుంటిపల్లి)కి రూ. 20వేలు, జంగల వెంకటేష్(బుక్కపట్నం)కు రూ. 10వేలు, కృష్ణారెడ్డి (ఈదులపల్లి) కి రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శంకర, రమణ, లక్ష్మీనరసు, తదితరులు పాల్గొన్నారు.

సాగుభూముల కోసం భూపోరాటాలు : వ్యకాసం

ప్రజాశక్తి-పెనుకొండ

భవిష్యత్తులో, ప్రస్తుత ప్రభుత్వాల నిరంకుశ, నియంతృత్వ వైఖరిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా విశాల ఐక్య ఉద్యమాలు రూపొందించడానికి ప్రజల సహకారంతో ఢిల్లీలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యాలయం నిర్మిస్తున్నామని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగరాణి పేర్కొన్నారు. పట్టణంలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ నిధి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ అధ్యక్షతన విరాళాలు సేకరించారు. నాగరాణి మాట్లాడుతూ వ్య.కా. సం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలు, కష్టజీవుల కోసం అనేక పోరాటా లు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, సమాచార హక్కు చట్టాలను సాధించుకున్నామన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూముల కోసం రాష్ట్ర వ్యాప్తంగా భూ పోరాటాలు చేస్తున్నది సంఘమే అన్నారు. ప్రజలు ఇచ్చే ప్రతి పైసాను సంఘం నిర్మాణానికి ఉపయోగిస్తామన్నారు. కార్యక్ర మంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ, సిపిఎం నాయకులు తిప్పన్న, కిష్టప్ప, అంజనప్ప పాల్గొన్నారు.

విరాలాలు సేకరిస్తున్న వ్య.కా.సం నాయకులు

'దొంగల పాలనలో ఉన్నాం' : పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి-బత్తలపల్లి

రాష్ట్రంలో పైన ఒక దొంగ పాలన సాగిస్తుంటే, నియోజకవర్గాల్లో గజదొంగలుగా ఎమ్మెల్యేలు మారారని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీరామ్ మండల పరిధి లోని డి.చెర్లోపల్లి గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామస్తులు శ్రీరామ్‌ను ప్రత్యేకంగా అలంకరిం చిన ఎద్దుల బండిపై ఊరేగించి గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్, మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. శ్రీరామ్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని కబ్జాలు, దందాలు, ఇసుక అక్రమ రవాణాకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారికి కచ్చితంగా బుద్ధి చెబుతామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

పలువురు వైసిపి నుంచి టిడిపిలో చేరిక

పలువురు కీలక వైసిపి నాయకులు టిడిపిలో చేరగా శ్రీరామ్ వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో దరూరు రామకృష్ణ, మోదుపల్లి నారప్ప, దరూరు వెంగనాయుడు, వెంకటనారాయణ, దరూరు వెంకటరాముడు, జక్కినేని మల్లికార్జున, వెంకటస్వామి, సుబ్బరాము, నారాయణ, లోకేష్, శింగనమల నారాయణ, శింగనమల శ్రీనివాసులు ఉన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ కుమార్, మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి, నాయకులు సురేంద్రనాయుడు, కుమ్మర పోతలయ్య, దరూరు చంద్రశేఖర్, ధరూరు నాయుడు, కిష్ట, గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, కృష్ణమూర్తి, దేవేంద్రనాయుడు, వెంకటపతి, గోపాల్‌నాయుడు, బాలవెంకటప్ప, నారా రవి, నరసప్పనాయుడు, పెద్ద పుల్లన్న, పురుషోత్తం నాయుడు, బోయ దామోదర్, బోనాల ఆకులప్ప, బోనాల శంకర్, వెంకటరమణప్ప, సుబ్బరాయుడు, బుజ్జి, ప్రభాకర్‌రెడ్డి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలన అవినీతిమయం

కొత్తచెరువు : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆరోపించారు. మండల పరిధిలోని బైరాపురం పంచాయతీ ఓబుళదేవర పల్లి, సాయినగర్ క్రాస్‌లో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి, అధికారంలోకి రాగానే వాటిని తూచ తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఓబుళదేవరపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన లోకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, కిష్టప్ప, గోపాల్ రెడ్డి, శంకరప్ప, చెన్నారెడ్డి, లక్ష్మీనారాయణ,¯ కశప్ప, సురేష్, సుధాకర్, భక్తవత్సలంనాయుడు, డ్రైవర్ కేశప్ప, సూరి, పెద్దన్న, శంకర, తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : మండల పరిధిలోని కేకాతి గ్రామంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేపట్టే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. బూత్‌ఇన్‌ఛార్జి మహదేవప్ప వంద శాతం పూర్తిచేసిన సందర్భంగా తిప్పేస్వామి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, మడకశిర పట్టణ కన్వీనర్ మనోహర్, మడకశిర రూరల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, శ్రీనాథ్, బూదిపల్లి జయరాములు, బంగెప్ప, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : రొళ్ల మండల పరిధిలోని జియన్ పాళ్యం, హనుమంతనపల్లి, బిజిహళ్లి పంచాయతీ పరిధిలోని అగ్రహారం, మల్ల సముద్రం గ్రామాల్లో టిడిపి నాయకులు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దాసిరెడ్డి, బిఎస్ గురుమూర్తి, జీకే ఈరన్న, రామకృష్ణ, భరత్, వెంకటేష్, సన్నీరప్ప, తిమ్మయ్య, శివన్న, మంజు, నారాయణప్ప, రామన్న, కిట్టప్ప, బోజప్ప, తిమ్మరాజు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని కోట్లపల్లి గ్రామానికి చెందిన వైసిపికి చెందిన 1వ వార్డు మెంబర్ సి.రామాంజనేయులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు. పల్లె మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం ఆయన గ్రామంలో పర్యటించి పలువురిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడూరు ఓబులేసు, శ్రీరామిరెడ్డి, పుల్లప్ప, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, రామయ్య, జగన్, నరసింహులు పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న పరిటాలశ్రీరామ్

ఆలయ నిర్మాణానికి 'కందికుంట' విరాళం

ప్రజాశక్తి-తనకల్లు

మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న సీతారామాంజ నేయస్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ రూ. 50 వేల విరాళం ప్రకటించాడు. ఆలయానికి అవసరమయ్యే గ్రానైట్ కూడా తీసిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, శంకర్‌నాయుడు, కావడి ప్రవీణ్‌కుమార్, సోంపాల్యం నాగభూషణ, మిరాశి వేమనారాయణ, మల్లికార్జున, గ్రామస్తులు పాల్గొన్నారు. రెడ్డివారిపల్లి గ్రామంలో ఆదివారం కందికుంట వెంకటప్రసాద్ టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కదిరి నియోజ కవర్గంలో జనసేన, టిడిపి విజయం సాధిస్తుందన్నారు. మనమంతా కలిసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించ బోతున్నాం అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, శంకర్‌నాయుడు, రాజారెడ్డి, దేశా యి జయచంద్రరెడ్డి, విధుర శేఖర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కావడి ప్రవీణ్ కుమార్, సోంపల్లి నాగభూషణ, కుంచే నాగేంద్రప్రసాద్, జనసేన పార్టీ ఎంపిటిసి అమర్ కార్తికేయ, పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

కదిరి టౌన్ : పట్టణంలోని కందికుంట నివాసంలో తలుపుల మండలానికి చెందిన శంకర్ ఆధ్వర్యంలో నూతనకాలవ వైసిపి మాజీ ఎంపిటిసి మల్లికార్జుననాయుడు, రామ్మోహన్ నాయుడు టిడిపిలో చేరగా కందికుంట టిడిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో విశ్వనాథ్‌రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు రమణ, ఉప సర్పంచి షేక్, బాబ్‌జాన్, నారాయణరెడ్డి, సిద్ధమ నాయుడు, మండల రైతు సంఘం నాయకుడు నారాయణ స్వామి, లక్ష్మయ్య పాల్గొన్నారు.



పార్టీలోకి చేరిన వారితో కందికుంట వెంకటప్రసాద్